స్పామ్ కాల్స్, మెసేజ్‌లకు చెక్

న్యూఢిల్లీ, నవంబర్ 26: పనిలో ఉన్నప్పుడో.. ప్రయాణం చేస్తున్నప్పుడో.. లేక విశ్రాంతి తీసుకుంటున్నప్పుడో కొంపలు మునిగిపోతున్నట్టు కాల్స్ వస్తూంటాయి. తీరా ఫోన్ ఎత్తి మాట్లాడితే.. అక్కడ ఆ ప్లాట్, ఇక్కడ ఈ క్రెడిట్ కార్డ్ ఆఫర్ అంటూ రకరకాల అడ్వర్టైజ్‌మెంట్లు. ఇక ఇన్‌బాక్స్ నిండిపోయేలా ఎస్ఎంఎస్‌ల సంగతి సరేసరి. ఆ ఫోన్ కాల్స్‌ను ఎత్తలేక, ఈ మెసేజ్‌లను డిలీట్ చేయలేక మొబైల్ ఫోన్ యూజర్లు సతమతమైపోతున్నారంటే అతిశయోక్తి కాదు. మనలో చాలామందిదీ ఇదే పరిస్థితి.

ఇదీ సంగతి..

అవాంఛిత మొబైల్ ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్‌లు ఇటీవలి కాలంలో బాగా పెరిగిపోయాయి. అయితే కొత్తగా వస్తున్న కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషీన్ లెర్నింగ్‌లు ఈ సమస్య నుంచి మనల్ని బయటపడేస్తాయనుకుంటే పొరబాటే. ఎందుకంటే సైబర్ క్రిమినల్స్ ఈ టెక్నాలజీలనే వాడుతున్నారిప్పుడు. రోబోకాల్ వంటి టెక్నిక్స్‌ను ఉపయోగించి మొబైల్ ఫోన్ యూజర్లకు స్పామ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లను చేస్తున్నారు మరి.

ఏం చేయాలి?

నిజానికి గత కొన్నేండ్లుగా టెలికం రెగ్యులేటర్ ట్రాయ్.. మొబైల్ ఫోన్ వినియోగదారులను ఎంతగానో విసిగిస్తున్న ఈ అవాంఛిత కాల్స్, మెసేజ్‌లకు అడ్డుకట్ట వేయాలని తీవ్రంగానే శ్రమిస్తున్నది. ఈ క్రమంలో వచ్చినదే 'డు నాట్ డిస్టర్బ్ (డీఎన్‌డీ)' సదుపాయం. మీ మొబైల్ నెంబర్‌కు డీఎన్‌డీని యాక్టివేట్ చేయడం ద్వారా స్పామ్ కాల్స్, మెసేజ్‌ల సమస్య నుంచి బయటపడవచ్చు. అయితే కొన్ని మొబైల్ ఫోన్స్‌లో మెసేజ్ యాప్‌లోనే వద్దనుకున్న మెసేజ్‌ను మార్క్‌చేసి వాటిని ఆపేసుకోవచ్చు.

డీఎన్‌డీ యాక్టివేట్ ఎలా?

ఎయిర్‌టెల్ కస్టమర్లు

- ఎయిర్‌టెల్ డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- కిందనున్న రెడ్ కలర్ సెక్షన్‌లో 'క్లిక్ హియర్'పై క్లిక్ చేయాలి.
- అక్కడ తెరుచుకునే బాక్స్‌లో మీ మొబైల్ నెంబర్‌ను టైప్ చేయాలి.
- వచ్చే ఓటీపీతో కొత్త స్క్రీన్‌లోకి వెళ్లి 'స్టాప్ ఆల్'ను ఎంచుకోవాలి. లేదా 1909కు 'START 0' అని మెసేజ్ పెట్టినా డీఎన్‌డీ అవుతుంది.

జియో కస్టమర్లు

- మైజియో యాప్‌కు వెళ్లాలి.
- అక్కడ మోర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి.
- ఆ తర్వాత 'డు నాట్ డిస్టర్బ్'పై క్లిక్ చేయాలి.
- 'సెట్ ప్రిఫరెన్స్'ను ఎంచుకోవాలి.
- పుల్లి బ్లాక్‌ను ఎంచుకొంటే అన్నీ ఆగిపోతాయి.
- అయితే బ్యాంక్ లావాదేవీ సంబంధిత మెసేజ్‌లు, ప్రభుత్వ ఏజెన్సీల సందేశాలు ఆగవు.

వీఐ కస్టమర్లు

- మైవీఐ.ఇన్/డీఎన్‌డీ వెబ్‌సైట్‌కు వెళ్లాలి.
- అక్కడ మీ మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేయాలి. సెండ్ ఓటీపీపై క్లిక్ చేయాలి.
- ఓటీపీని ఎంటర్ చేసి వెరిఫైపై క్లిక్ చేయాలి.
- ఫుల్, పార్షియల్ డీఎన్‌డీ లేదా బ్లాక్ ప్రమోషన్స్‌లో ఏదో ఒకదాన్ని ఎంచుకోవచ్చు.



భారీగా తగ్గిన బంగారం ధర

2 రోజుల్లో తులం రూ.2,400 డౌన్ • హైదరాబాద్‌లో రూ.77,240

హైదరాబాద్/న్యూఢిల్లీ, నవంబర్ 26: దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్ టైమ్ హై రికార్డులతో హోరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ బంగారం ధర ఏకంగా రూ.1,310 పడిపోయింది. రూ.77,240 వద్ద స్థిరపడింది. సోమవారం కూడా రూ.1,090 కోల్పోయిన విషయం తెలిసిందే. ఇక 22 క్యారెట్ రేటు ఈ ఒక్కరోజే రూ.1,200 తగ్గి 10 గ్రాములు రూ.70,800 వద్ద నిలిచింది. అంతకుముందు రోజు రూ.1,000 పడిపోయింది. దేశ రాజధాని ఢిల్లీలో తులం పసిడి విలువ రూ.1,250 క్షీణించి రూ.78,150 పలుకుతున్నది. సోమవారం రూ.1,000 తగ్గిన సంగతి విదితమే. అలాగే కిలో వెండి ధర రూ.1,100 తగ్గి రూ.90,600లుగా ఉన్నది. మునుపటి రోజు రూ.1,600 పడిపోయింది. కరెన్సీ మార్కెట్‌లో డాలర్ బలోపేతం.. గ్లోబల్ గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తున్నది.

శశి రుయా కన్నుమూత

న్యూఢిల్లీ, నవంబర్ 26: బహుళ వ్యాపార, పారిశ్రామిక రంగ సంస్థ ఎస్సార్ గ్రూప్ వ్యవస్థాపకుల్లో ఒకరైన శశికాంత్ రుయా కన్నుమూశారు. ఆయన వయసు 80 ఏండ్లు. అనారోగ్య సమస్యలతో సోమవారం అర్ధరాత్రి ముంబైలో మరణించినట్టు రుయా కుటుంబం ఓ ప్రకటనలో మంగళవారం తెలియజేసింది. తన సోదరుడు రవి రుయాతో కలిసి 1969లో ఎస్సార్‌ను శశి రుయా ప్రారంభించారు.

ఓలా ఎలక్ట్రిక్ మంగళవారం గిగ్, గిగ్‌ప్లస్ పేరిట కమర్షియల్ స్కూటర్లను తెచ్చింది. ఎక్స్‌షోరూం ధరల శ్రేణి రూ.39,999-49,999. సింగిల్ చార్జింగ్‌పై 112 కిమీ దాకా వెళ్లగలవు. ఎస్1 జెడ్, జెడ్‌ప్లస్ మోడళ్లనూ ఆవిష్కరించింది. ధరల శ్రేణి రూ.59,999-64,999.

బయోసిమిలర్స్ ఉత్పత్తిలో

తెలంగాణ భేష్

మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ): టీకాలు, జనరిక్ ఔషధాల తోపాటు క్యాన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమైన బయోసిమిలర్స్ ఉత్పత్తిలో ప్రపంచ గమ్యస్థానంగా తెలంగాణ వృద్ధి చెందిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో మరింత ముందడుగు వేసే దిశగా ప్రస్థానం కొనసాగుతోందని తెలిపారు. మంగళవారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఇండో-బెల్జియం లైఫ్ సైన్సెస్ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా 33% వ్యాక్సిన్లు, జనరిక్ ఔషధాలు తెలంగాణ నుంచే సరఫరా అవుతున్నాయన్నారు. కొత్త అవకాశాలతో బెల్జియం కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి 24-26 మధ్య హైదరాబాద్‌లో జరగనున్న బయో ఏషియా సదస్సులో ఇక్కడికి వచ్చిన ప్రముఖులంతా పాల్గొనాలని కోరారు. ఈ సదస్సుకు బెల్జియం రాయబారి డిడియర్ వాండర్హాసెల్ట్, డాక్టర్ రెడ్డీస్ ఎండీ జీ.వీ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

అదానీకి రేటింగ్స్ దెబ్బ

అమెరికా కేసు నేపథ్యంలో ఏడు సంస్థలకు మూడీస్ నెగెటివ్ ఔట్‌లుక్

పలు అదానీ బాండ్లను ప్రతికూలంలో పెట్టిన ఫిచ్

న్యూఢిల్లీ, నవంబర్ 26: అమెరికా లంచం కేసులో గౌతమ్ అదానీ ఇరుక్కోవడం.. అదానీ గ్రూప్‌నకు రకరకాల సమస్యల్ని తెచ్చిపెడుతున్నది. ఇప్పటికే ఆయా కంపెనీల షేర్ల విలువ దేశీయ స్టాక్ మార్కెట్‌లో పడిపోతుండగా, విదేశీ మదుపరులు పెట్టుబడులకు దూరం జరుగుతున్నారు. తాజాగా ప్రముఖ గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలైన మూడీస్, ఫిచ్‌ల సెగ కూడా అదానీకి తగిలింది. అదానీ గ్రూప్‌లోని ఏడు సంస్థల రేటింగ్ ఔట్‌లుక్‌ను 'స్టేబుల్' నుంచి 'నెగెటివ్'లోకి దిగజార్చినట్టు మంగళవారం మూడీస్ ప్రకటించింది. వీటిలో అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్, రెండు అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ విభాగాలు, అదానీ ట్రాన్స్‌మిషన్ స్టెప్ వన్ లిమిటెడ్, అదానీ ట్రాన్స్‌పోర్టేషన్ రెస్ట్రిక్టెడ్ గ్రూప్ 1, అదానీ ఎల్క్ట్రిసిటీ ముంబై లిమిటెడ్, అదానీ ఇంటర్నేషనల్ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలున్నాయి. మరోవైపు అదానీ ఎనర్జీ, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై బాండ్లను నెగెటివ్ మోడ్‌లో పెట్టినట్టు ఫిచ్ రేటింగ్స్ స్పష్టం చేసింది. దీంతో ఆయా సంస్థల్లోకి పెట్టుబడులు, బాండ్ల క్రయవిక్రయాలు రిస్క్‌లో పడ్డట్టైంది.

టోటల్‌ఎనర్జీస్‌పై..

ఫ్రాన్స్‌కు చెందిన ఇంధన దిగ్గజం టోటల్‌ఎనర్జీస్.. అదానీ గ్రూప్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టబోమంటూ చేసిన ప్రకటనపై గ్రూప్ సంస్థ స్పందించింది. మా కార్యకలాపాలపై ఈ నిర్ణయం ఏ రకమైన ప్రభావం చూపబోదంటూ అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేర్కొన్నది.

నష్టాల్లో స్టాక్స్

మంగళవారం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో వివిధ అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువ గరిష్ఠంగా 7 శాతానికిపైగా పడిపోయింది. బీఎస్ఈలో అదానీ గ్రీన్ ఎనర్జీ 7.05 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 4.78 శాతం, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 3.79 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 3.50 శాతం, అదానీ పోర్ట్స్ 3.23 శాతం, అదానీ విల్మర్ 2.44 శాతం, అంబుజా సిమెంట్స్ 2.30 శాతం, అదానీ పవర్ 2.04 శాతం, సంఘీ ఇండస్ట్రీస్ 1.91 శాతం, ఏసీసీ 1.37 శాతం, ఎన్డీటీవీ 0.09 శాతం మేరకు దిగజారాయి. ఇక బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 105.79 పాయింట్లు క్షీణించి 80,004.06 వద్ద, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 27.41 పాయింట్లు కోల్పోయి 24,194.50 వద్ద నిలిచాయి.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

మెట్‌పల్లి, నవంబర్26: శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని మెట్‌పల్లి డీఎస్పీ రాములు హెచ్చరించారు. మంగళవారం మెట్‌పల్లి, కోరుట్ల పట్టణంలోని పోలీస్‌స్టేషన్ల ఆవరణలో ఆయా సర్కిళ్ల పరిధిలోని రౌడీ షీటర్లతో సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ రౌడీ షీట్లు నమోదైన వారు ఇక నుంచి సత్ప్రవర్తనతో మెలగాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, సెటిల్మెంట్ల పేరిట సామాన్య ప్రజలను వేధించినా చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. అవసరమైతే పీడీ ఆక్ట్ నమోదు చేస్తామని స్పష్టం చేశారు. గతాన్ని విడిచిపెట్టి, సమాజంతో సంఘటితం కావాలని, మంచి ప్రవర్తనతో కొనసాగుతూ సాధారణ జీవితాన్ని గడపాలని సూచించారు. ఎవరైతే తమ ప్రవర్తను మార్చుకోరో..? అలాంటివారు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. అలాగే రౌడీ షీటర్లపై నిరంతర నిఘా, కార్యకలాపాల పర్యవేక్షణపై పోలీస్ అధికారులకు డీఎస్పీ దిశానిర్దేశం చేశారు. ఆయా కార్యక్రమాల్లో సీఐలు నిరంజన్‌రెడ్డి, సురేశ్‌బాబు, మల్లాపూర్, కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం

జగిత్యాల రూరల్, నవంబర్ 26: ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని టీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు జిల్లా కార్యవర్గాన్ని స్థానిక విశ్వకర్మ భవన్ ఫంక్షన్‌హాల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కందుకూరి రవిబాబు, ప్రధాన కార్యదర్శిగా మామిడి నరేష్, అసోసియేటెడ్ అధ్యక్షుడిగా అరిగెల అశోక్, కోశాధికారిగా గణేశ్‌తోపాటు 20 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ టీజీఓ సంఘం ఉద్యోగుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్నదని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులు, విరమణ పొందిన వారి పెన్షన్ బిల్లులు సత్వరమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

నిర్వాసిత రైతులతో గ్రామసభలు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 26 : సదర్‌మాట్ బరాజ్ బ్యాక్ వాటర్‌లో భూములు కోల్పోతున్న మూలరాంపూర్, కొమటికొండాపూర్ గ్రామాల రైతులతో ఆయా గ్రామాల్లో రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ హాజరై, రైతులతో మాట్లాడారు. మూలరాంపూర్ గ్రామంలోని 21మంది రైతులకు గాను 16.04 ఎకరాలు, కోమటి కొండాపూర్‌లో 40మంది రైతులకు గాను 36.39ఎకరాల భూమి బ్యాక్ వాటర్‌తో మునిగిపోతున్నదని చెప్పారు. రైతులకు ఏమైనా అభ్యంతరాలుంటే 60 రోజుల్లో ఆర్డీవో కార్యాలయంలో తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, సదర్‌మాట్ ఇరిగేషన్ అధికారులు ఆర్ఐలు రేవంత్, రమేశ్, పంచాయతీ కార్యదర్శులు సరిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ సాగుతో అధిక లాభాలు

పెగడపల్లి, నవంబర్ 26: పామాయిల్ సాగుతో రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని జగిత్యాల డివిజనల్ ఉద్యానవన శాఖ అధికారి స్వాతి పేర్కొన్నారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన సదస్సులో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పామాయిల్ ఒకసారి సాగు చేస్తే 35 ఏండ్ల దాకా పంట దిగుబడిని ఇస్తుందని, దీనికి తోడు ఏడాదిలో 9 నెలల పాటు పంట కోతలు ఉంటాయని వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు 4,200 ఎకరాల్లో రైతులు సాగు చేశారని, మరో 500 ఎకరాల్లో సాగుకు రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు. సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకం అందిస్తున్నందున రైతులు ముందుకు రావాలని కోరారు. ఇక్కడ ఏవో శ్రీకాంత్, ఏఈవోలు మల్లేశం, అక్షయ్, పవన్, సరోజనీ, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్ సంజీవ్, రైతులు ఉన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉద్యానవన శాఖ అధికారి స్వాతి

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

యూసుఫ్‌నగర్‌లోని స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

- కలెక్టర్ సత్యప్రసాద్
- యూసుఫ్‌నగర్ ప్రభుత్వ పాఠశాల సందర్శన
- మెట్‌పల్లిలో సర్వే ఆన్‌లైన్ డాటా ఎంట్రీ పరిశీలన

కోరుట్ల రూరల్, నవంబర్ 26: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. మంగళవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను అధికారులతో కలిసి సందర్శించారు. తరగతి గదులు, విద్యార్థులకు అందజేసే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, లేదంటే చర్యలు తప్పవని నిర్వాహకులను హెచ్చరించారు. ఆయన వెంట కోరుట్ల ఆర్డీవో జీవాకర్‌రెడ్డి, ఏఈవో గంగుల నరేశం, మండల స్థాయి అధికారులు, నాయకులు గుగ్గిల్ల సురేశ్‌గౌడ్, ముక్కెర లింబాద్రి ఉన్నారు.

డాటా ఎంట్రీని త్వరగా పూర్తి చేయాలి

మెట్‌పల్లి, నవంబర్ 26: కుటుంబ సర్వే వివరాలు ఆన్‌లైన్ నమోదును తప్పులు లేకుండా త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. మంగళవారం మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో కుటుంబ సర్వే వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. సంబంధిత అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లతో మాట్లాడారు. సలహాలు, సూచనలు చేశారు. మున్సిపల్ కమిషనర్ మోహన్, సిబ్బంది ఉన్నారు.

విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ఠాణా ఆవరణలో మొక్క నాటి నీరుపోస్తున్న ఎస్పీ అశోక్ కుమార్

- ఎస్పీ అశోక్ కుమార్
- జగిత్యాల రూరల్ ఠాణాలో తనిఖీ

జగిత్యాల రూరల్, నవంబర్ 26: విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ అశోక్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం జగిత్యాల రూరల్ ఠాణాను సందర్శించారు. పెండింగ్ కేసులపై రివ్యూ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు. స్టేషన్ పరిధిలో కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలన్నారు. ప్రజాసమస్యలపై వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా భరోసా కల్పించాలన్నారు. స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేట్లు చూడాలన్నారు. పోలీస్‌శాఖ ఉపయోగిస్తున్న నూతన టెక్నాలజీ గురించి అధికారులకు, సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఇక్కడ డీఎస్పీ రఘు చందర్, సీఐ కృష్ణరెడ్డి, ఎస్ఐలు సుధాకర్, దత్తాద్రి, కుమారస్వామి, సతీష్ పాల్గొన్నారు.

ర్యాజ్యాంగ స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలి

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 26: పోలీసులు రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేయాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలందరికీ ప్రాథమిక హక్కులు, చట్టాలు రూపొందించారన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజారక్షణ లక్ష్యంగా పోలీసు వ్యవస్థ ఏర్పడిందని, చట్ట ప్రకారం విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు కిరణ్‌కుమార్, వేణు, ఆర్ ఎస్సైలు, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్ల లావాదేవీలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

జగిత్యాల రూరల్, నవంబర్ 26: ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లకు సంబంధించి లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా సెర్ప్ ఫైనాన్స్ డీపీఎం విజయ భారతి సూచించారు. మంగళవారం ధరూర్, అంబారిపేట, తిప్పన్నపేట, గోపాల్‌రావుపేట, రూరల్ మండలంలోని అంతర్గాం, తాటిపెల్లి గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోళ్లు, డాటా ఎంట్రీ తదితర వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటి వరకు రూరల్ మండలంలో 18 సెంటర్ల ద్వారా 738 మంది రైతుల నుంచి 39,040 క్వింటాళ్లు, అర్బన్ మండలంలోని 5 సెంటర్ల ద్వారా 200 మంది రైతుల నుంచి 11,058 క్వింటాళ్లు ధాన్యం సేకరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏపీఎం గంగాధర్, వ్యవసాయశాఖ అధికారులు నాగరాజ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

SUPER HIT... నేడే చూడండి

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ముల్లికార్జున - కూకటపల్లి 11.15,2.30,6.15,9.30
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,6.00
రాజధాని - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30
వెంకటరమణపద్మావతి ఎ/సి - కాచిగూడ 6.15
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,6.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
లక్ష్మి - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
తాహ్మీల్ - ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘాట్ 11.00,6.00
ఎఎంబి సినిమాస్-గచ్చిబౌలి 9.45,4.05,7.10,10.25
అమీర్‌పేట్ 10.10,1.10,7.40,10.30
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15,6.30PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.55,5.35,10.45
పివిఆర్ ఆర్.కె - బంజారాహిల్స్ 10.15AM,11.05PM
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.05,11.05PM
పివిఆర్ ఫ్రస్టిజ్‌మాల్ - మాదాపూర్ 1.35,7.35,10.40
పివిఆర్ నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,5.05,7.40,11.05
పివిఆర్ సరిలేయా ఎ/సి - పంజాగుట్ట 10.55,4.10
పివిఆర్ సినిఆర్ - ఎర్రమంజిల్ 1.10,4.25PM
పివిఆర్ సినిఆర్ - మూసారంబాగ్ 1.35,7.35,11.00
పివిఆర్ ప్రిస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.00,4.45,1.15
పివిఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ 10.05,7.45,11.10
పివిఆర్ ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.05,8.00,11.10
పివిఆర్ PRISM మాల్ - గచ్చిబౌలి 10.20,10.50PM
సినిపోలిస్ లులు మాల్ - కూకట్‌పల్లి 10.40,1.55,4.30,11.20
సినిపోలిస్ CCPL - మల్కాజ్‌గిరి 10.00,4.40,1.05
సినిపోలిస్ డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.00,4.45,11.10PM
సినిపోలిస్ మంత్రామాల్ - అత్తాపూర్ 4.40,11.10PM
సినిపోలిస్ సుధ ఎ/సి - శాలిబండ 4.00PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.05,7.35 PM
ఐనాక్స్ జి.ఎస్.ఎమ్ - మల్కాజిగిరి 10.05,1.30,7.25,10.50
ఐనాక్స్ ఎం.పి.మాల్ - కాచిగూడ 3.00,9.50PM
ఐనాక్స్ సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ 1.00,7.15
మిరజ్ సినిమాస్ - చంద్రనగర్ 10.00,4.20,10.50
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.20,4.30,10.40
లక్ష్మీనరసింహా - మియాపూర్ 10.05,4.10,10.30
ఎఎంఆర్ - మాలాలి 10.45,1.45,4.45, 7.45,10.45 PM
మూవీటైమ్ ప్లాటినమ్ - అమీర్‌పేట 10.00,4.00,7.20
మూవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి 2.00,10.45 PM
మూవీటైమ్ ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 10,00,4.00,10.15
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.25,1.30,4.35,7.30,10.50
ఎఎంబి - గచ్చిబౌలి 9.55,4.25,7.00,10.30
ఎఎఎ - అమీర్‌పేట్ 1.15,7.10,10.20 PM
ఏషియన్ సినీ పేర్జర్ - ఉప్పల్ 10.30,1.25,7.35,10.40
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.10,1.25,4.20,7.40,10.35
జిపిఆర్ - కూకట్‌పల్లి 7.15 PM
ఏషియన్‌రాశిక - క్రాస్ 1.25,7.30 PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.35,1.25,4.30,10.50
విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 1.00,4.10,7.20,10.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00AM,6.00PM
షా కాంప్లెక్స్ - చింతల్ 2.30,9.30 PM
టివోలి - సికింద్రాబాద్ 11.15,1.20,4.20,7.20,10.50
సినిమార్క్ - ఆర్.సి.పురం 10.30,1.40,7.40,10.45
ఆకర్ష సినిమాస్ - నల్లగండ్ల 10.30,2.05,4.50,7.40
జెపి ఎ/సి - చందానగర్ 10.25,4.35,7.30,10.40
సినిఆర్ఎస్ సినిమాస్-వరంగల్ సాయికృష్ణ - కరీంనగర్ ముక్తాశ్రీనివాస్-కరీంనగర్ SVC ప్రతిమ - కరీంనగర్ సంపరాట్‌దీలక్ష్మి - ఆదిలాబాద్ శ్రీనివాస - మహబూబ్‌నగర్ సినియస్ గీతా - నిజామాబాద్ సినిఆర్‌వేణు - నిజామాబాద్ సంపరాజ్ - నిజామాబాద్ విస్తోస్ సినిప్లెక్స్ - మిర్యాలగూడ
రాఘవ - మిర్యాలగూడ ప్రియ 70 - కామారెడ్డి సినిఆర్ జెఆర్ మాల్ - భద్రాచలం శ్రీనివాస - హుజూర్‌నగర్ విశ్వరూప - కొత్తగూడెం దుర్గ 70 - జగిత్యాల రుక్మిణి - సంగారెడ్డి జెమినీగోల్డ్ - మంచిర్యాల
ప్యారడైజ్ - కరీంనగర్ సాయిదత్త 35 - మెదక్ మల్టిప్లెక్స్ - గద్వాల్ విష్ణురామ్ - కోదాడ తిరుమల